విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 8 ఫిబ్రవరి 2026

# రావులచెరువులో ఘనంగా 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం

- క్యూఆర్ కోడ్‌తో భూమి వివరాల పారదర్శకత
- రైతుల భూములకు రాజముద్రతో రక్షణ
- వైఎస్సార్సీపీ పాలనలో భూ సర్వేల్లో భారీ అవకతవకలు
- రాష్ట్రానికి 'వైరస్'లా మారిన జగన్మోహన్ రెడ్డి పాలన
- జగన్ ఫోటోలతో రైతుల ఆస్తులపై హక్కు చెలాయించే ప్రయత్నం- మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఎవరబ్బ సొమ్మని.. పాసు పుస్తకాలపై మీ ఫోటోలు వేసుకున్నారు
- ఇది రాజముద్ర లాంటి కచ్చితమైన ప్రభుత్వం.. పరిటాల శ్రీరామ్
- మీ భూమి -- మీ హక్కు రైతులకు నిజమైన న్యాయం
- భూ సర్వేను రాజకీయ లాభాలకు వాడుకున్న వైఎస్సార్సీపీ
- రైతుల ఆస్తులపై అనిశ్చితిని సృష్టించిన గత పాలన - చిలకం మధుసూదన రెడ్డి



ధర్మవరం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ధర్మవరం రూరల్ మండలం, రావులచెరువు గ్రామంలో 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం కింద ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి గార్లతో కలిసి కలిసి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతులకు పూర్తి న్యాయం చేకూర్చడమే 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంచి ఉద్దేశంతో ప్రారంభమైన భూ సంస్కరణ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేస్తుంటే, దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్సార్సీపీ పాలనలో అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. 2019లో కరోనా మహమ్మారి దేశాన్ని వణికించిన సమ-యంలో, రాష్ట్రంలో మరో "వైరస్"లా వైఎస్సార్సీపీ పాలన ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళలు, వ్యవసాయ కార్మికులు ఇలా అన్ని వర్గాలను వేధించిన ఆ పాలనను ప్రజలు ఐక్యంగా ఎన్డీఏ కూటమి నాయకత్వంలో రాష్ట్రం నుంచి పారదోలారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత పాలనలో జరిగిన భూ అవకతవకలను సరిదిద్దే దిశగా ముందుకు సాగుతోందన్నారు. రీసర్వే టెక్నాలజీ, డ్రోన్లు, శాటిలైట్ వ్యవస్థలను వినియోగించి భూముల రీసర్వే నిర్వహిస్తూ, డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి హక్కు పత్రాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ సర్వేల్లో తీవ్ర అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. వారి పార్టీకి చెందినవారికి ఉన్న అర ఎకరాలను ఐదు ఎకరాలుగా చూపించి, పార్టీకి చెందని రైతుల పది ఎకరాలను ఒక ఎకరాగా చూపించిన సంఘటనలు గ్రామాలన్నింటిలో చూశామని పేర్కొన్నారు. ఇలాంటి అన్యాయాలను సరిచేసి, భూమిపై ఆధారపడి జీవించే ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు 35 లక్షల పాసుపుస్తకాలు అందించామని, ఈ నెలలోనే మరో లక్ష 65 వేల పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భవిష్యత్తులో ఎవరి భూమి హక్కులు కోల్పోకుండా ఉండేందుకు, ఎవ్వరూ భూ రికార్డులను టాంపరింగ్ చేయకుండా ఉండేందుకు ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. క్యూఆర్ కోడ్ ద్వారా రైతులు తమ భూమి వివరాలను స్వయంగా పరిశీలించుకునే అవకాశం కలుగుతుందన్నారు. తాతముత్తాతల నుంచి వచ్చిన వారసత్వ భూములు అయినా, స్వయంకృషితో సంపాదించుకున్న ఆస్తులైనా రైతులకే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించడం దుర్మార్గమని విమర్శించారు. అలాంటి పాలన కొనసాగి ఉంటే భవిష్యత్తులో భూములపై హక్కులే కోల్పోయే ప్రమాదం ఉండేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల భూములకు పూర్తి భద్రత కల్పిస్తూ, భూ హక్కులను శాశ్వతంగా పరిరక్షించే దిశగా చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూమి హక్కులను పూర్తిగా భద్రపరచడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రావులచెరువు గ్రామంలో 7424.90 ఎకరాల విస్తీర్ణంలో 1848 మంది పట్టాదారులు ఉండగా, రీ--సర్వే అనంతరం గ్రామాన్ని 3712 ఎల్ పి ఎం లుగా సర్వే చేశామని చెప్పారు. ఈ ప్రక్రియలో 854 పట్టాదారు పాసుపుస్తకాలు సిద్ధమయ్యి, అందులో 851 ఎలాంటి లోపాలు లేకుండా జారీ అయ్యాయని తెలిపారు. మిగిలిన 3 పాసుపుస్తకాల్లో స్వల్ప సాంకేతిక లోపాలు ఉండగా, వాటిని త్వరలో సరిదిద్దుతామని, ఇంకా జారీ చేయాల్సిన 997 పాసుపుస్తకాలను 2026 మార్చిలో పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందగలుగుతారని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థిరత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మన భూములపై మనకే హక్కులు ఉండాలి కానీ.. గత ప్రభుత్వంలో వారి తాతలు సంపాదించిన ఆస్తుల్లాగా.. ప్రజల పాసుపుస్తకాలపై వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. భవిష్యత్ లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా రీసర్వే చేసిన సమయంలో అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికి హక్కుల ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి కోర్టులకు వెళ్లి సమస్యలను పరిష్కారం కాకుండా చేసుకోవద్దని సూచించారు. మరోవైపు రాయలచెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు....

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ, మీ భూమి -- మీ హక్కు కార్యక్రమం రైతులకు నిజమైన న్యాయం చేకూర్చేలా, అత్యంత పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల భూముల హక్కులను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రీ-సర్వే పేరుతో రైతుల భూములను కబ్జా చేయాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రీ-సర్వేలో రైతుల భూముల్లో నాటే రాళ్లపై, రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలపై కూడా తన ఫోటో వేయించుకొని వ్యక్తిగత ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇది రైతుల పట్ల చూపిన నిర్లక్ష్యం, పైశాచిక ఆనందానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అలాంటి స్వార్థ రాజకీయాలకు తావివ్వకుండా, రైతుల హక్కులను కాపాడే దిశగా మీ భూమి -- మీ హక్కు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రతి పొలాన్ని సర్వే చేసి, స్పష్టమైన హద్దులు నిర్ణయించి, రైతులకు హద్దులు చూపించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను అందించడం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, ఎమ్మార్వో సురేష్, రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కృషితోనే 25ఏళ్ల క్రితం అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందని.. ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు అన్నారు. శనివారం జరిగిన మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో ఆయన మంత్రి సత్యకుమార్ గారితో కలిసి పాల్గొన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేకి కళాశాల అధ్యాపకులు, వైద్యులు ఘన స్వాగతం పలికారు. సిల్వర్ జూబ్లీ పైలాన్ కు మంత్రి సత్యకుమార్ గారు, ఎమ్మెలీ దగ్గుపాటి ప్రసాద్ గారు భూమి పూజ చేశా-రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ వెనుకబడిన అనంతపురం జిల్లాకు మెడికల్ కళాశాల తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారే అన్నారు. ఈ క్యాంపస్ సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉండటం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆ తర్వాత 2014లో పీజీ సీట్లు కూడా వచ్చాయన్నారు. 25ఏళ్ల పాటు దినదినాభివృద్ధి చెందుతూ అనేక అవార్డులు సాధించే విధంగా కళాశాల మారిందంటే.. ఇక్కడ పని చేసే ఎంతో మంది అధ్యాపకుల కృషి ఉందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా టీడీపీ హయాంలోనే వచ్చిందన్నారు. ఇది పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం నిజంగా ఒక వరం అన్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలో రోగుల సంఖ్య భారీగా పెరిగిందని.. 3వేల మంది అవుట్ పేషెంట్లు, 13వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అందుకే దీనిని 13వందల పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గారు జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో అధ్యాపకులు ఇతర స్టాఫ్ 441మంది ఉండాల్సి ఉండగా.. 308మంది మాత్రమే ఉన్నారని.. ఇంకా 133మంది సిబ్బంది కొరత ఉందన్నారు. వీటిని భర్తీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా హాస్టల్ ను ప్రారంభించడంతో పాటు నూతన ల్యాబ్ ను ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ గారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు కోరారు.

## అనంతపురంలో బీసీ సింహ గర్జన గోడ పోస్టర్ ఆవిష్కరణ -- మహాసభకు భారీ పిలుపు




అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు బీసీ సింహ గర్జన గోడ పోస్టర్ను బీసీవై పార్టీ పిఎసి కమిటీ సభ్యులు పాల రమేష్ యాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జిట్టా రామ్మోహన్, బెస్త పవన్ కుమార్, వరప్రసాద్, రాష్ట్ర విద్యార్థి కమిటీ సురేష్ యాదవ్, సోషల్ మీడియా కమిటీ యశ్వంత్ నియోజకవర్గ కన్వీనర్ డాకా రాజు , మంజునాథ్ రెడ్డి బీసీ సింహ గర్జనకు మద్దతు తెలిపిన ఎస్సీ జన సంఘం అధ్యక్షులు దాసుగానిపల్లి కుల్లాయప్ప, బీసీ సంఘం సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకుంటూ రాజకీయంగా అనుగతొక్కుతున్నారని, పదవులలో అగ్రవర్ణాలకు మాత్రమే కేటాయించి, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా బీసీలకు రాజధాని లో 1000 ఎకరాల భూమిని కేటాయించాలని, బీసీల కుల గణన సమగ్రంగా చేపట్టాలని, బీసీ రక్షణ చట్టం అమలు పరచాలని, బీసీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని, విద్యా, ఉద్యోగాలు ,స్థానిక సంస్థలు,చట్ట సభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో ఈ నెల 22వ తేదీ విజయవాడ లో గుంటూరు హైవేలో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే అంబేడ్కర్ కర్పూరి ప్రాంగణం లో భారీగా బీసీ సింహ గర్జన కార్యక్రమం జరుగుతుందని దీనిని అందరూ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వ బహిరంగ సభ ఘన విజయం



ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కల్లుకుంట గ్రామంలో "రైతులకు భూమి ఒక ఆస్తి కాదు... జీవనాధారం" అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ బహిరంగ సభ ఘనంగా, విజయవంతంగా ముగిసిందని టీడీపీ ఏపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డ ఫక్రుద్దీన్ తెలిపారు.

ఈ బహిరంగ సభకు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి టీజీ భరత్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జై నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల చేతుల్లోకి నేరుగా రాజముద్ర ఉన్న పట్టాదారి పుస్తకాలను అందజేశారు. రైతులకు భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, వారి జీవనాధారమని ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

శనివారం జరిగిన పత్రికా సమావేశంలో గడ్డ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ రైతుల పట్టాదారి పుస్తకాలపై తన ముద్ర వేయించుకోవాలనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా పాలన సాగించిందని విమర్శించారు.

ప్రస్తుతం అలా కాకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తోందని, పెండింగ్‌లో ఉన్న అన్ని పథకాలను కూడా త్వరలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని గడ్డ ఫక్రుద్దీన్ తెలిపారు

## ఈ సారైనా ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చి మాట నిలుపుకోండి - బాకే హబీబుల్లా డిమాండ్



అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు బాకే హబీబుల్లా తీవ్రంగా విమర్శించారు.

మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ముస్లిం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి నాయకులు గాలికొదిలేశారని మండిపడ్డారు. ముఖ్యంగా "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టోలో పండుగ కానుకలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, గత రంజాన్ పండుగకు ప్రభుత్వం ఎలాంటి పండుగ తోఫా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఈ నెలలో ప్రారంభమవుతున్న రంజాన్ పండుగకు అయినా తోఫా ఇచ్చి ప్రభుత్వం తన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కావడం లేదని, ముస్లింలకు ఎలాంటి షరతులు లేకుండా ఇస్తామన్న 'పెళ్లి కానుక' పథకం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. అలాగే ముస్లిం మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలుకాకపోవడం బాధాకరమన్నారు.

ఇక నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. అలాగే లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన 'ఇస్లామిక్ బ్యాంక్' హామీ ఏమైందని ప్రశ్నించారు.

కేవలం ముస్లింలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, విద్యార్థులు కూడా ఈ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిగా అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అన్ని హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ మూడవ వార్షికోత్సవం




యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్‌లో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దుర్గా, లక్ష్మీ, గణపతి, రుద్ర హోమాలు భక్తుల సమక్షంలో వైదిక విధివిధానాలతో నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తులచే శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి భావంతో జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో వేములపాడు గ్రామంలో నివాసం ఉంటున్న చుక్కలూరు పవన్ కుమార్ రెడ్డి భార్య భాగ్యలక్ష్మి వీరి కుమారుడు రంజిత్ కుమార్ రెడ్డి 1వ వర్ధంతి ని జ్ఞాపకం చేసుకుంటూ తన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమంలోని వృద్ధులకు, నిరాశ్రయులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుమారునికి నివాళి అర్పించి, కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదనాన్నలు రామానందరెడ్డి, పురుషోత్తం రెడ్డి, చెల్లెలు సహారిక పాల్గొన్నారు

## పాఠశాలల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి



యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాంజలి 2.0 ఒక రోజు ఓరియెంటేషన్ శిక్షణా తరగతులను సర్వశిక్షా అభియాన్ అనంతపురం నుండి వచ్చిన కమ్యూనిటీ మొబిలైజర్ అధికారి చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. శిక్షణా తరగతులను పరిశీలించిన అనంతరం ఆయన శిక్షణకు హాజరైన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పూర్వ విద్యార్థులు భాగస్వాములై తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## సేవా దృక్పథంతో వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసిన శశిభూషణ్ రెడ్డి



యాడికి, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సమీపంలో ఉన్న చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు పామిశెట్టి బాలయ్య తెలిపారు. యాడికి మండలం లక్షుంపల్లి గ్రామానికి చెందిన శశిభూషణ్ రెడ్డి సేవా భావంతో వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య హేమలత, ఆమె తండ్రి మహాదేవరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని వృద్ధులకు భోజనం వడ్డించారు. సమాజంలోని వృద్ధులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆశ్రమ నిర్వాహకులు ఆకాంక్షించారు




## విద్యాంజలి 2.0 పై శిక్షణ కార్యక్రమం



ఆత్మకూరు, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరి గాంధీభ పాఠశాల నందు శుక్రవారం రోజున విద్యార్థినిలు చదువుల తల్లి సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. సరస్వతి దేవికి అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ పూజ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లీమరోస్ మాట్లాడుతూ కేజీబీవీ నందు 2025-26 కి ఆఖరి విద్యా సంవత్సరం ఇదేనని మార్చిలో జరుగు పబ్లిక్ పరీక్షలకు రాయడానికి విద్యార్థినీలు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ ఈ పబ్లిక్ పరీక్షలు నందు పాఠశాలలోనే విద్యార్థినిలు అందరము ఉత్తీర్ణత శాతాన్ని సాధిస్తామని అదేవిధంగా పబ్లిక్ పరీక్ష నందు ఉత్తమ విద్యాబోధన అందించిన గురువులు, మరియు పాఠశాల యొక్క పేరు ప్రతిష్టలు, జిల్లా స్థాయిలో నలుమూలల మారుమ్రోగేలా విద్యార్థినిలు అందరూ చదువుపై ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాసి కేజీబీవీ యొక్క ప్రతిష్టలు అగ్రస్థానంలో నిలుపుతామని వారన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలు నందు చదువుల తల్లి సరస్వతి యొక్క ఆశీస్సులు విద్యార్థినీల అందరు పైన ఉండాలని ప్రతి ఒక్కరు పరీక్ష నందు ఉత్తీర్ణులైన అవ్వాలని సరస్వతి దేవి కి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీమరోస్, టీచర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు

## డీకే తండా భూ తగాదాలో గాయపడిన బాధ్యతలు పరామర్శించిన సిపిఐ



ఆత్మకూరు, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
ఆత్మకూరు మండలం గోరదిండ్ల గ్రామం డీకే తండాలో భూమి విషయంలో ఇరవర్గాలు గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం అనంతపురం పెద్ద ఆస్పత్రి చికిత్స పొందుతున్న వారిని సిపిఐ నాయకులు పరామర్శించారు. భూ తగాదా పై బాధితుల యొక్క భూ సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ
బాధితులను ఎవరైతే కొట్టారో ఎవరైతే దాడి చేశారో వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఐ వెంటనే కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ఎం రమేష్, సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, ఆత్మకూరుమండల కార్యదర్శి బంగారు శివ, బి రామాంజనేయులు, ప్రసాద్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాల్ని అందజేత



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
తరిమెల పి. హెచ్ సి వైద్యాధికారి డా. శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గత సెప్టెంబర్ మరియు అక్టోబర్ మాసాలలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో దృష్టి సంబంధ సమస్యల్ని గుర్తించడం కోసం నిర్వహించిన స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మంజూరు అయిన కంటి అద్దాల్ని శింగనమల కెజిబివి పాఠశాలలో 27 మందికి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 13 మందికి మరియు సి.బండ మీదపల్లి ఉన్నత పాఠశాలలో 6 గురికి అందజేయడమైనది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యారులకు కంటి ఆరోగ్యానికి సంబందించి తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారం అందులో ముఖ్యంగా విటమిన్ ఎ ప్రాధాన్యత గురించి తెలియచేయడమైనది. అదే విధంగా ఫిబ్రవరి 17 వ తేది నిర్వహించే నులి పురుగల నివారణ కోసం ఆల్బెండజోల్ పంపిణీ ప్రాధాన్యత తెలియజెప్పడమైనది. కార్యక్రమంలో వైద్యాధికారి డా.శంకర్ నాయక్ గారితో పాటు మండల విద్యాధికారి శివప్రసాద్ , కెజిబివి ఎస్.ఓ గీతారాణి, శింగనమల ఉన్నత పాఠశాల హెచ్.ఎమ్ మల్లికార్జున, బండ మీద పల్లి ఉన్నత పాఠశాల హెచ్.ఎమ్ శోభారాణి , వైద్య సిబ్బంది - సి . హెచ్. ఓ గంగాధర్ , ఎమ్.పి.హెచ్.ఇ.ఓ చంద్ర శేఖరరెడ్డి , ఆప్తాల్మిక్ అధికారి హరిప్రసాద్ , ఎమ్.ఎల్. హెచ్.పి లు దివ్యభారతి, అప్సర్ భాను , హెల్త్ అసిస్టెంటు రమణయ్య , ఎ ఎన్ ఎమ్ తస్నీమ్ మరియు ఆశాలు పాల్గొనడమైనది.

## మామిడి రైతులను ఆదుకోవాలి -- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు



అనంత, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వ్యాప్తంగా మామిడి తోటల్లో విస్తృతంగా పూతలు రావడంతో ఈ ఏడాది మామిడి కాయల పంట అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ఉద్యానవన అధికారులు పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని పరివేక్షణ లేకుండా మండల స్థాయిలో రైతులకు సలహాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తే చర్యలు తప్పు అని ఆయన అన్నారు. అలాగే మామిడి పంట పూత దశలో ఉందని పూత పింద రాలకుండా రైతులకు సలహా సూచనలు ఇవ్వాలని అలాగే రైతులు నష్టపోకుండా, ధరలు పడిపోకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
అలాగే అధిక రసాయన మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలపై హార్టికల్చర్ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ, అవసరమైనంత మాత్రమే సరైన మందులు వాడేలా మార్గదర్శనం చేయాలని తెలిపారు.
పకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించేలా గ్రామాల్లో అవగాహన సభలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బూత్ మేనేజ్మెంట్ విజయమే ఎన్నికల విజయానికి బీజం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం మంగళగిరి టీడీపీ సెంట్రల్



ఆదోని, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
ఆఫీస్‌లో నియోజకవర్గ అబ్జర్వర్లకు బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ రాబోయే ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచే మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్‌లో నియోజకవర్గ అబ్జర్వర్లకు ప్రత్యేక బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్‌ను నిర్వహించారు.
ఈ కార్యక్రమం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో అత్యంత క్రమబద్ధంగా జరిగింది. బూత్ సాయిలో పార్టీ కార్యకలాపాల నిర్వహణ, ఓటర్లతో నిరంతర అనుసంధానం, సంస్థాగత బలోపేతం, ఎన్నికల వ్యూహాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం మాట్లాడుతూ, ప్రతి బూత్‌నే పార్టీ విజయానికి పునాది అని పేర్కొన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో పార్టీని విజయపథంలో నడిపించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా నియోజకవర్గ అబ్జర్వర్లకు స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బూత్ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ నిర్మాణమే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కీలకమని ఈ వర్క్ షాప్ మరోసారి నిరూపించింది.

## నారా లోకేష్ ని కలిసిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలిసిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ
ఈరోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఐటి డవిద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలిసిన ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ కలిసి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేషన్ బోర్డు సభ్యులు, వీక్ బూత్ ఇంచార్జ్‌ల శిక్షణ కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చాను. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## నారా లోకేష్ ని కలిసిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలిసిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ
ఈరోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఐటి డవిద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలిసిన ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ కలిసి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేషన్ బోర్డు సభ్యులు, వీక్ బూత్ ఇంచార్జ్‌ల శిక్షణ కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చాను. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ గా ప్రమాణ స్వీకారం చేసి అనంతపురం అర్బన్ కి విచ్చేసిన గాజుల అదేన్న



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ గా ప్రమాణ స్వీకారం చేసి అనంతపురం అర్బన్ కి విచ్చేసిన గాజుల అదేన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు టిడిపి నాయకులు చిన్న జలాలపురం సుధాకర్

## గుమ్మేపల్లిలో తాగునీటి కొత్త పైప్ లైన్ కు 5 లక్షలు మంజూరు



శింగనమల, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ )
సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో పాత పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో తాగునీటికి ఇబ్బంది కావడంతో సర్పంచ్ దేగల లలితమ్మ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సమస్యను సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి గౌరవ శాసన సభ్యురాలు మండల అధికారులకు సూచించి మండల పరిషత్ నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈరోజు పనులను సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం కొత్త పైపులైన్ కోసం భూమి పూజ చేయడం జరిగింది కొత్త పైపులైన్ మంజూరు చేసిన గౌరవ శాసనసభ్యులకు గుమ్మేపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేగల శ్రీనివాసులు లక్ష్మయ్య ఆదిరెడ్డి బోయ ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున నాగభూషణాచారి ఓబయ్య వడ్డే శివ రోశయ్య కురువ ప్రకాష్ మంగళ శ్రీరాములు దిగేంద్ర దేగల హరీష్ దేగల కిరణ్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జిల్లాలో నిర్వహించబడుతున్న ఆర్.ఎం.పి / పి.ఎం.పి క్లినిక్స్ ను తనిఖీలు నిర్వహించిన పోలీసులు




అనంతపురం, ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు..
జిల్లాలో ఆర్.ఎం.పి / పి.ఎం.పి పేరుతో నిర్వహించబడుతున్న క్లినిక్స్‌పై ఈరోజు సంబంధిత మండలాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.
ఈ తనిఖీలను రెవిన్యూ మరియు వైద్య శాఖ సిబ్బందితో కలిసి సంబంధిత మండలాల ఎస్ఐలు సంయుక్తంగా చేపట్టారు. తనిఖీల సందర్భంగా క్లినిక్స్‌లో అందిస్తున్న వైద్య సేవలు, రిజిస్ట్రేషన్ వివరాలు, వైద్య అర్హతలు, ఔషధాల నిల్వ, క్లినిక్‌లో ఉన్న సౌకర్యాలు, శుభ్రత, అత్యవసర వైద్య పరికరాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా అక్రమంగా వైద్యం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే క్లినిక్ కుల నిర్వాకులకు సోకాజ్ నోటీలు జారీ చేశారు.







## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిన్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సహ-ాయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్

కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.



◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా - పావు కిలో
బిర్యానీ ఆకు - ఒకటి
అల్లం తరుగు - అరస్పూను
పచ్చిమిర్చి - ఒకటి
ఉప్పు - రుచికి సరిపడా
గరం మసాలా - అర స్పూను
వెల్లుల్లి తరుగు - అర స్పూను
జీలకర్ర - అర స్పూను
నూనె - ఒక స్పూను
కొత్తి మీర తరుగు - ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస-్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్ఫరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.


ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.





వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?



కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com